విశాలాంధ్ర
సంచా చందాలు
దిన పత్రిక 16 పైసలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 4-38	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H/VJ/47

పంపుటి 23 సంచిక 283 | విజయవాడ 9-1-74 బుధవారం | 4 పేజీలు 16 పైసలు

అహ్మదాబాద్‌లో 'కర్ఫ్యూ' విధింపుకు విద్యార్థుల నిర్ణయం

అహ్మదాబాద్, జనవరి 8

ధరల పెరుగుదలకు, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలల మూతకు వ్యతిరేకంగా తమ ఆందోళనను ఉధృతం చేయడానికి నగరంలో రేపు 3 గంటలపాటు "కర్ఫ్యూ"నుఅమలుజరపాలని విద్యార్థి నాయకులు నేడిక్కడ నిర్ణయించారు.

కోయంబత్తూరు ఉప ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థికి అన్నాడి.యం.కె. తోడ్పాటు

పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల సర్దుబాట్లు ఒప్పందం

మద్రాసు జనవరి 8

కోయంబత్తూరు లోక్‌సభ నియోజకవర్గం ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని తమ పార్టీ బలపరుస్తుందని అన్నా డి. ఎం. కె. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం జి రామచంద్రన్ ప్రకటించారు

పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పైవిధంగా తెలియజేశారు. తమిళనాడుకమ్యూనిస్టు సమితికార్యదర్శి శ్రీ కళ్యాణసుందరం కూడా ఎత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు

కమ్యూనిస్టుపార్టీ - అన్నా డి ఎం కె ల మధ్య కుదిరిన ఎన్నికల సర్దుబాటు ఒప్పందం క్రింద పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల్లో 22 స్థానాలకు అన్నా డి. ఎం. కె పోటీ చేస్తుందనీ, 7 స్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ పోటీ చేస్తుందనీ, మిగిలిన స్థానాన్ని తమిళనాడు ముస్లింలీగ్‌కు వదిలి పెట్టడం జరిగిందని శ్రీ రామచంద్రన్ చెప్పారు.

పుదుచ్చేరి ఎన్నికలు ఫిబ్రవరి 24 న జరుగుతాయి.

కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ మరుదాచలం

కోయంబత్తూరు లోక్‌సభ ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ ఎం. మరుదాచలాన్ని నిర్ణయించారు. శ్రీ ఎం కళ్యాణసుందరం అభ్యర్థి పేరును ప్రకటించారు.

శ్రీ మోహన్‌కుమారమంగళం మృతివల్ల ఖాళీ ఏర్పడిన పుదుచ్చేరి లోక్‌సభ సీటుకు పోటీ చేసేందుకూ, కోయంబత్తూరు నియోజకవర్గంలో పోటీ ఉపసంహరించుకోనేందుకూ మార్క్సిస్టుపార్టీకి ఇంకా అవకాశం వుందని శ్రీ రామచంద్రన్ అన్నాడు

పుదుచ్చేరి నియోజకవర్గంలో మార్క్సిస్టుపార్టీ అభ్యర్థిని అన్నాడి యం.కె, కమ్యూనిస్టుపార్టీలు హృదయ పూర్వకంగా బలపరుస్తాయని ఆయన చెప్పారు

పెంబర్ టౌంబాయి నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థికి పోటీగా తోడ్పాటు నిస్తున్న మార్క్సిస్టుపార్టీకి, కోయంబత్తూరు నియోజకవర్గంలోమాత్రం మినహాయింపులు ఎందుకు ఉండాలని శ్రీ ఎం. జి రామచంద్రన్ ప్రశ్నించారు.

మార్క్సిస్టుపార్టీ వంటి అసలు భారతపార్టీ తీసుకున్న నిర్ణయం విడ్డూరమైనదని శ్రీ వీ రామమూర్తి వంటి మార్క్సిస్టు పార్టీ నాయకులు పరిగణించగలరని, అన్నా డి. ఎం. కె. కమ్యూనిస్టుపార్టీల వాయకత్వాన ఉన్న రాష్ట్రంలోని అభ్యుదయ కామక శక్తులకు మరింత బలం చేకూర్చుగలదని శ్రీ రామచంద్రన్ అన్నారు

ఉభయ రివల్యూషనరీ పార్టీలూ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, స్వతంత్ర పార్టీలు, (రాజాజీ)కమ్యూనిస్టుపార్టీ అన్నాడి ఎం కె ల అభ్యర్థులకు తోడ్పాటును ప్రకటించాయని ఆయన అన్నారు

పుదుచ్చేరి ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల పేర్లు త్వరలో ప్రకటించబడుతాయని ఆయన తెలిపారు

పుదుచ్చేరి - లోక్‌సభ నియోజకవర్గం విషయంలో అన్నా డి ఎం కె ఎలాంటి నిర్ణయం తీసుకున్నప్పటికి కమ్యూనిస్టుపార్టీ దాన్ని బలపరగలదని శ్రీ రామచంద్రన్ తెలిపారు

ఫోర్డ్ బెదిరింపు

అరబ్ దేశాలకు

వాషింగ్టన్, జనవరి 8

అమెరికాకు మానే సరఫరాపై అరబ్ దేశాలు యిలాగే ఆంక్షలను కొనసాగిస్తే, ఆ దేశాలకు 'మాము ఆహార ధాన్యాల సరఫరాను ఆపివేస్తామని అమెరికా ఉపాధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్ నేడిక్కడ బెదిరించాడు.

మంచుతో తయారీ కంపెనీ అసోసియేషన్‌లో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హెచ్చరించాడు.

పశ్చిమాసియా దేశాలకు అమెరికా సోయాబీన్ మానె, గోధుమలు తదితర ఆహార ధాన్యాలు ఎగుమతి చేస్తున్నది

అరబ్ దేశాలు మానెసరఫరాపై విధించిన ఆంక్షలను త్వరలోనే ఎత్తివేయవచ్చునని ఆశాభావం ప్రకటిస్తూ ఆ దేశాలకు ఆహార ధాన్యాల సరఫరాను ఆపివేయడం అంత తేలిగ్గా జరగదని ఆయన అన్నారు.

మానె సంక్షోభాన్ని పరిష్కరించడానికి దేశంలోని పెట్రోల్ పరిశ్రమను జాతీయం చేయాలన్న సూచనను ఫోర్డ్ త్రోసిపుచ్చాడు.

సోవియట్‌లో మానె ఉత్పత్తి పెంపు

మాస్కో, జనవరి 8

సోవియట్ యూనియన్‌లో ఈ సంవత్సరం మానె ఉత్పత్తి సుమారు 80 మిలియన్ టన్నులకు పెరిగినట్టు టాస్ ప్రకటించింది

దీనితో ఈ సంవత్సరం సోవియట్‌లో మొత్తం మానె ఉత్పత్తి 450 మిలియన్ టన్నులకు చేరుకుంది

సోవియట్‌లో అపారమానెనిధులున్నాయి దాదాపు 7 రాష్ట్రాల్లో ఈ మానె గనులు ఉన్నాయి

1980 నాటికి సోవియట్‌లోకి ఒక్క పైపీరియా గనుల్లోనే ఉత్పత్తి 300 మిలియన్ టన్నుల మానె ఉత్పత్తి అవుతుంది.

ఇదిలోతం

"అసలు పనకు ప్రతిపక్షం మైందుకూ మనమే వారిలాగా మాట్లాడేస్తున్నాం కదా?"

వార్షిక ప్రణాళికపై చర్చలకు ఢిల్లీకి బృందం

ముఖ్యమంత్రి వాయకత్వాన

హైదరాబాద్, జనవరి 8

ఆంధ్రప్రదేశ్ వార్షిక ప్రణాళికపై జనవరి 14 వ తేదీన ఢిల్లీలో జరగనున్న మంత్రివర్గ స్థాయి చర్చలలో పాల్గొనడానికిరాష్ట్రప్రణాళిక, ఆర్థికశాఖ అధికారులు, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, ఆర్థిక మంత్రి శ్రీ మూడం రామచంద్రారెడ్డి జనవరి 14 వ తేదీన బయలుదేరి వెళ్ళనున్నారు.

ఈబృందానికి ముఖ్యమంత్రివాయకత్వం వహిస్తారు.

రాష్ట్రానికి సంబంధించి 5 వ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడిపై కూడ ప్రణాళికా వంతంలో ఈబృందం చర్చలుజరపవున్నది.

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అదు అంశాల విషయంలో హామీ యిచ్చిన కేంద్రసహాయం పరిమాణానికి తుదిరూపమిచ్చే విషయంపైన కూడ ముఖ్యమంత్రి చర్చలు జరపనున్నారు. మూడు ప్రాంతాల అభివృద్ధిబోర్డుల అధ్యక్షులు కూడ ఢిల్లీ వెళ్ళవచ్చునని తెలుస్తున్నది

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రు. 100 కోట్లు యివ్వడానికి కేంద్రంఅంగీకరించినట్లు తెలుస్తున్నది. అవసరాల ప్రాతిపదికపై ఆ మొత్తాన్ని మూడుప్రాంతాల మధ్య ఎంపికీ చేసుకనుకుంటే తమ తమ ప్రాంతాలలో అభివృద్ధికి సంబంధించి విస్తృతమైన ఎత్తుకాలను రూపొందించ వలసిందిగా ప్రాంతీయబోర్డులమీదఆధారపడనున్నారు.

తగినంత ఆర్థిక సహాయాన్ని కేంద్రం మంజూరు చేయక పోయినపక్షంలో రాష్ట్రం వుద్రోగమింద పాలదని భావిస్తున్నారు.

పశ్చిమజర్మనీ, బ్రిటన్‌ల సాయంకై చైనా అభ్యర్థన

న్యూఢిల్లి, జనవరి 8

తన నావికా, వైమానిక దళాలను ఆధునికీకరణ చేయడానికి, ఎట్టిపరిస్థితుల్లోనూ నష్టపు జర్మనీ, బ్రిటన్ నౌకా యాన్ని చైనా కోరుతున్నది.

విదేశ రక్షణ అణు పరిశోధన కేంద్రాల అభివృద్ధికి చైనా, ఎక్కువ జర్మనీల మధ్య సహకారం అవకాశాలను గురించి చర్చించడానికి గాను గత మాసంలో చైనా రాష్ట్ర వేత్తల బృందం పక్షం రోజులపాటు ఎక్కువ జర్మనీలో గడిపింది.

ఈ విషయాన్ని హాంకాంగ్ స్టాండర్డ్ పత్రిక తెలిపింది

నష్టపు జర్మనీకి సంబంధించిన అనేక అణు పరిశోధన కేంద్రాలను ఆ బృందం సందర్శించింది.

చైనాలోని పెట్రోల్ - కెమికల్ అటమిక్ రియాక్టర్, ప్రీడర్ రియాక్టర్ అభివృద్ధికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని నష్టపు జర్మనీనుంచి సంపాదించడానికి చైనా శాస్త్రవేత్తలు ఆసక్తి ప్రదర్శించారు.

చైనా తన స్వంత విమానాలను నిర్మించు కొనడానికిగాను నష్టపు జర్మనీ సహాయాన్ని చైనా కోరింది

బ్రిటన్‌నుంచి అత్యంత ఆధునికమైన 890 ఎ రోర్స్‌రాయిస్ జెట్ ఇంజన్లను కొనుగోలు చేయడానికి చైనా సంప్రదింపులు సాగిస్తున్నది

సింగరేణి బొగ్గు గనిలో కార్మికునిమృతి

కొత్తగూడెం, జనవరి 8

కొత్తగూడెం 7 వ ఇంక్లైన్ బొగ్గుగనిలో నిన్న మొదటి షిఫ్టులో కోల్‌కట్టర్ బొగ్గు అడ్డుకు మృతిచెందాడు ఆయన వయస్సు 45 సంవత్సరాలు

ఆ కార్మికుడు పనిచేస్తుండగా ప్రమాదం సంభవించి అక్కడికక్కడే మృతిచెందాడు.

ఆయన మృతివల్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రసమితి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసింది. ఆయన కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేసింది

గనులలో జరిగిన భద్రతాచర్యలు గైకొని కార్మికుల ప్రాణాలను కాపాడవలసిందిగా ప్రభుత్వానికి, గనుల అధికారులకు యూనియన్ విజ్ఞప్తి చేసింది.

మృతిచెందిన అర్జునకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు

వంశధార ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి పరిపడా నిధులు

ముఖ్యమంత్రి హామీ

శ్రీకాకుళం, జనవరి 8

9 వ ప్రణాళికలో వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి వేగవంతం పూర్తి చేయడానికి పరిపడా నిధులను కేటాయించడం జరుగుతుందనిరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నిన్న శ్రీకాకుళం, రాజాం, పొచ్చిలి బహిరంగసభలో ప్రసంగిస్తూ హామీ యిచ్చారు

శ్రీకాకుళంజిల్లాతో పాటు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలను త్వరితంగా పారిశ్రామికీకరణ చేయడం జరుగుతుందని, మధ్యతరహా, చిన్నతరహా పిటి పాడుదల వనరులు ఏనియోగానికి వస్తాయి తీసుకుంటామనికూడా ఆయన హామీ యిచ్చారు

స్థానిక సంస్థల ఎన్నికలపద్ధతిలో మార్పు తీసుకరావడంజరుగుతుందని, నచ్చేమాదంలో కలెక్టర్ల, జెడ్పీచైర్మన్ల, మున్సిపల్ చైర్మన్ల, జిల్లా పరిషత్, ఎంపాయితీ సమితుల అధ్యక్షుల సమావేశం జరుగనున్నదని శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ సభలో రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ యర్రా లక్ష్మణదాస్, సీడీయం ఇరిగేషన్ మంత్రి శ్రీ పి కృష్ణమూర్తి రాయుడు దేవాదాయమంత్రి శ్రీ నాగిరెడ్డి నారాయణరాజు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. వెంకటనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెసు-కమ్యూనిస్ట్ నాయకుల చర్చలు

యు. పి. ఎన్నికల సర్దుబాటుపై

న్యూఢిల్లి, జనవరి 7

ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు నేడిక్కడ తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బహుగుణను, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్‌ను కలిసి ఎన్నికల సర్దుబాట్ల సమస్యపై చర్చలు జరిపారు చర్చల వివరాలు తెలియారేలేదు.

ఐ. ఎన్. టి. యు. సి. అక్కసు

లక్నో, జనవరి

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు చేసుకోనున్న ఎన్నికల సర్దుబాట్ల పట్ల ఐ. ఎన్ టి యు సి ఉత్తర ప్రదేశ్ శాఖ అక్కసును వెళ్ళగక్కింది.

పెట్రోల్ ఎగుమతి దేశాల చర్చలు

జెనీవాలో

జెనీవా, జనవరి 8

పెట్రోల్ ఎగుమతి దేశాల సంస్థ ప్రతినిధులు నేడిక్కడ చర్చలు ప్రారంభించారు

మానె రవ సమస్యపైనా, వర్ధమాన దేశాలతో వాణిజ్య సంబంధాలపైనా ఆసంస్థ ప్రతినిధులు చర్చిస్తున్నారు

జెనీవాలోని ఒక పెద్ద హోటల్‌లో రాబు చర్చలు జరుపుతున్నారు చర్చలుప్రారంభం కావడానికిముందు ఆసంస్థ ప్రతినిధి విలేకరులతో మాట్లాడుతూ గత రెండుమాసాలుగానూ ధరలుఎగిరిపడుతూ పెరిగాయని, తత్‌పరిణామంగా తలెత్తిన సమస్యల పరిష్కారానికి ఇప్పుడిక్కడ చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

తర్వాత మానె ఎగుమతి దేశాల సంస్థ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్ కిచ్చి విలేకరులతో మాట్లాడుతూ మానె ధరను నిర్ణయించడానికి చర్చలు తీసుకోవలసిందిగా తమ సంస్థకు చెందిన ఆర్థిక కమిషన్ బోర్డును అడేశామని తెలిపారు.

అయితే ఆయన ఆ విషయం గురించి అంతకు మించి వివరా లివ్వలేదు

అల్ అహ్రామ్ విమర్శ

కైరో, జనవరి 7

పెట్రోల్ ఎగుమతి దేశాలు కేవలం లాభాల కోసం అదే పనిగా మానె ధరలు పెంచుతుండడాన్ని కైరో పత్రిక అల్‌అహ్రామ్ విశదంగా విమర్శించింది. నేడు జెనీవాలో జరగనున్న పెట్రోల్ ఎగుమతి దేశాల సమావేశాన్ని ఉద్దేశిస్తూ రాసిన సంపాదకీయంలో ఆ పత్రిక పై విధంగా విమర్శించింది.

నార్మన్ కిర్క్ స్వదేశాగమనం

వెల్లింగ్టన్, జనవరి 8

న్యూజిలాండ్ ప్రధాని నార్మన్ కిర్క్ విదేశ పర్యటన ముగించుకుని నేడు స్వదేశం చేరుకున్నారు

ఆయన భారత, బంగ్లాదేశ్, మలేషియా, సింగపూర్ వగైరా దేశాల్లో పర్యటించారు.

ఎక్కడికం చేరుకున్న వెంటనే విలేకరులతో మాట్లాడుతూ చిన్న దేశాలు తమ భవిష్యత్తును నిర్ణయించుకునేందుకు తగినరీతి విస్తృతమైన అవకాశాలున్నాయని ఆయన అన్నారు

ప్రధానిచే నూలు మిల్లుకు శంకుస్థాపన

ఉత్తరప్రదేశ్‌లో

నందిలా (యు పి.) జనవరి 8

దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలను ఎప్పటికప్పుడు అడ్డుకోవడానికి కొన్ని వ్యక్తులు అదుపులేని స్వార్థపరులు అడ్డంకులు కల్గిస్తున్నారని ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ విచారాన్ని వ్యక్తం చేశారు

యు. 4 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న నూలుమిల్లును శంకుస్థాపన చేస్తూ దరల పెరుగుదల, కొరతవలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు త్వరితంగా తొలగిస్తామని అన్నారు

అయితే విధానాలపరిష్కారం లేదు కృత నిశ్చయంతో, అందరి సహకారంతో ఎలాంటి పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనగలమని ఆమె అన్నారు

పేదవర్గాలు కష్టాలను భరించి, ఇబ్బందులు కావించుకుంటున్న యీ సమయంలో సంపన్నవర్గాలు దేశ ఆర్థిక పరిస్థితి విషయంలో గగ్గోలుపెడుతున్నాయని అన్నారు

'గరీబీ హటావో' నినాదం నినాదంగానే మిగిలిపోయింది పెదుర్కొంటడాన్ని ప్రస్తావించి యిది తప్పనరు ప్రకటన తప్పు మరియేగాదని, వాగ్దానాలను అమలుచేయడం జరుగుతున్నదని తెలిపారు

కష్టాలతరబడివున్న పేదరికాన్ని కొద్ది సంవత్సరాల్లో పోగొట్టడమనేది సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు

పేదరికాన్ని పోగొట్టడానికి కొంతకాలం పడుతుంది. ప్రభుత్వం అందుకు కృతనిశ్చయంతో చర్యలు తీసుకుంటూనే వుందని ఆమె అన్నారు.

ప్రధాని సభలోగలభా

నందిలా, జనవరి 8

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగిస్తున్నపుడు కొద్దిమంది యువకులు గలాభా చేయడానికి ప్రయత్నించారు

నేడిక్కడప్రభుత్వ యాజమాన్యంకింద నడిచే స్పిన్నింగ్ మిల్లుకు పేరు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రసంగించడానికి ఆమె లేవగానే కొద్దిమంది యువకులులేచి మొదట 'మేము చెప్పేది వినండి' అని అరవగానే పోలీసులు వారిని తీసుకవెళ్ళారు.

పోలీసులపై నక్సలైట్లదాడి

ఇద్దరికి గాయాలు

పాట్నా, జనవరి 8

జనవరి 6 వ తేదీన జగదీష్‌పూర్ పోలీసు సర్కిల్‌లోని లాల్‌గంజ్ గ్రామంలోని పోలీసు బ్యారంపై 12 మంది సాయుధ నక్సలైట్లు దాడులు చేసారి, కాల్పులు జరపగా ఇద్దరు పోలీసులు ఒక గ్రామీణుడు గాయపడ్డారని నేడిక్కడకు అందిన అధికార సమాచారం తెలిపింది

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు. దాడుల ప్రేరణవలన కమ్మిన దట్టమైన పొగ ఉండటంవలన నక్సలైట్లు తప్పించుకు పోయారని పోలీసు అధికారులు తెలిపారు.

కేంద్ర మంత్రివర్గంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి?

న్యూఢిల్లీ, జనవరి 8

కేంద్రమంత్రివర్గంలో కాబినెట్‌మంత్రిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డిని నియమించినట్లు తెలియవచ్చింది.

ఆయన బహుశా రేపు ప్రమాణ స్వీకారం చేయవచ్చును.

ఆయనకుకమ్యూనికేషన్లమంత్రిత్వశాఖను కేటాయించవచ్చును ప్రస్తుతం ఆ శాఖను శ్రీ రాజబహదూర్ నిర్వహిస్తున్నారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర మంత్రి వర్గంలో జేరడంతో మంత్రివర్గ (కాబినెట్) సంఖ్య 18 కు పెరుగుతుంది

రు.50కోట్ల వ్యయంతో ఎలక్ట్రికల్ షీట్‌స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు

టి. ఎ. పాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 8

రు 50 కోట్ల వ్యయంతో ఎలక్ట్రికల్ షీట్‌స్టీల్‌ఫ్యాక్టరీని నిర్మించేవిషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, త్వరలో నిర్ణయాన్ని ప్రకటిస్తుందని భారీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ టి ఎ. పాయ్ నేడిక్కడ అన్నారు.

క్రాగో, క్రాంగో షీట్లను ఉత్పత్తిచేసే ప్రముఖ కంపెనీతో ఈ విషయం చర్చలు సాగుతున్నాయని ఆయన తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు, పెద్ద మోటారులకు, జనరేటర్లకు ఉపయోగించే షీట్లను ఉత్పత్తి చేసే ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్, సాంకేతిక వనరులను సమకూర్చడానికి జపాన్ కు చెందిన ఒక సంస్థ ఆసక్తి చూపుతున్నదని ఆయన అన్నారు

భారత ఎలక్ట్రికల్ పరికరాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ 24 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పై విషయాన్ని వెల్లడించారు

విద్యుత్ పరికరాల ఎగుమతికి సంబంధించి సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించుటకు ప్రభుత్వం నియమించిన కమిటీలో ఒక నెల లోపల నివేదిక అందచేయాలని కోరినట్లు శ్రీ టి ఎ. పాయ్ తెలిపారు

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న పరిస్థితి చాలా క్లిష్టమైందని, ఇదానీపై అరికట్టవలసిందేనని ఆయన అన్నారు.

రక్షణం అదనంగా విదేశ మారక ద్రవ్యాన్ని పొందుటకుగాను ఎగుమతుల కార్యక్రమాన్ని అభివృద్ధిచేయాల్సి వుందని అన్నారు.

రెండు తలల శిశువు

రంజాపూర్, జనవరి 8

21 సంవత్సరాల ఒక స్త్రీకి స్థానిక ఆర్. ఎం ప్రభుత్వ ఆస్పత్రిలో గత ఆదివారంనాడు రెండు తలలు, నాలుగు చేతులువున్న శిశువు జన్మించింది.

అవామీలీగ్ అధ్యక్షులుగా తిరిగి ముజిబుర్?

ఢాకా, జనవరి 7

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను తిరిగి అవామీలీగ్ అధ్యక్షులుగా కొనసాగవలసిందిగా అభ్యర్థించడం జరిగిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లూర్ రహ్మాన్ నేడిక్కడ వెల్లడించారు.

ఆయన పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతుంటే పార్టీ నిబంధనావళిని కొద్దిగా మార్చవలసి వుంటుందని తెలిపారు.

ఆ పార్టీ నిబంధనావళి ఒక వ్యక్తిని ఒక పదవిలో మాత్రమే వుండాలని నిర్దేశిస్తున్నది.

తనెల 18న జరిగే తమ పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావలసిందిగా అమెరికా సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నెడీని ఆహ్వానించామని జిల్లూర్ రహ్మాన్ తెలిపారు.

ముజిబ్ విముక్తి వార్షికోత్సవం

తనెల 10వ తేదీన ముజిబ్ విముక్తి వార్షికోత్సవాలు జరపడానికి అవామీలీగ్ కేంద్ర కమిటీ నిర్ణయించింది.

ముజిబుర్ రహ్మాన్ 1972 జనవరి 10 వ తేదీన పాక్ జైలునుంచి విడుదలై స్వదేశం చేరుకున్నారు.

జపాన్‌కుసోవియట్ ప్రతిపాదన

అణు ఇంధన ఉత్పత్తిలో సహకారానికి

టోకియో, జనవరి 8

అణు ఇంధనం ఉత్పత్తి చేయడంలో పూర్తి వనరుల సహకారంతో చేస్తామని సోవియట్ యూనియన్ జపాన్‌కు తెలిపింది.

సోవియట్ ప్రతినిధివర్గం జపాన్‌కో యిటేలు నర్వహించిన సందర్భంగా ఆ ప్రతిపాదన చేశారని జపాన్ పత్రిక వెల్లడించింది.

అధిక ధరలకు నిరసనగా విద్యార్థుల సమ్మె

అహ్మదాబాద్, జనవరి 8

అధిక ధరలకు నిరసనగా నగరంలో విద్యార్థులు నిన్నటినుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

వివిధ విద్యార్థి సంఘాలు యిచ్చిన పిలుపు మేరకు ఈ సమ్మె జరిగింది.

దాదాపు 360 పాఠశాలలు, కాలేజీలు సమ్మె మూలకంగా మూసివేశారు.

అహమ్మదాబాద్‌లోను, మెహ్సీలోమఖిలం సీరింగ్ కాలేజీలను, బాటి హాస్టళ్ళను ప్రభుత్వం మూసివేసింది.

హాస్టళ్ళలో విద్యార్థుల భోజన ఖర్చులు పెంచుచేయడంవల్ల నిరసనగా విద్యార్థులు జరిపిన ప్రదర్శనలవలన హాస్టళ్ళకు నష్టం సంభవించకుండా ముందు జాగ్రత్తకై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొంది

రెండు ప్రధానమైనరోడ్ మీద బస్సులపై రాళ్ళు రువ్వడం, మిర్జాపూర్ ప్రాంతంలో పోలీసులు దిక్కరించి సభను ఏర్పాటు చేయడం మినహా మరేవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగలేదని పోలీసు వర్గాలు తెలిపాయి

రాళ్ళు రువ్వుతున్న విద్యార్థులను పోలీసులు బెల్టాలతోకొట్టి చెదరగొట్టారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులనుఅరెస్టు చేశారు.

మున్సిపల్ అధికారులు బస్సులను నిలిపివేశారు.

ఈ సమస్యను పురస్కరించుకొని మరో 25 మందిని పోలీసులు గత రాత్రి అరెస్టు చేశారు.

ముందు జాగ్రత్తకోసం మొత్తం 131 మందిని పోలీసులు అరెస్టుచేసినట్లు తెలియచేయబడింది

సోవియట్‌కు కొత్త జపాన్ రాయబారి

టోకియో, జనవరి 8

జపాన్ ప్రభుత్వం నేడు ఇంతకుముందు సైబీరియాలో రాయబారిగా పనిచేసిన సీగ్మిట్సూను సోవియట్ యూనియన్ రాయబారిగా నియమించింది.

భారత-సోవియట్ ఉన్నతస్థాయి చర్చలు

న్యూఢిల్లీలో ఈనెల 11 న ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 8

ఈనెల 11 వ తేదీన న్యూఢిల్లీలో భారత-సోవియట్ ప్రతినిధులమధ్య ఉన్నత స్థాయి చర్చలు జరుగుతాయి. ఈ చర్చల్లో ఉభయ దేశాలమధ్య వాణిజ్య సంబంధాలను సమీక్షించి 1974 లో ఉభయ దేశాలమధ్య జరగవలసిన వాణిజ్య కార్యక్రమాన్ని రూపొందిస్తారు

చర్చల్లో సోవియట్ ప్రతినిధివర్గానికి సోవియట్ డిప్యూటీ వాణిజ్యమంత్రి గ్రిషిన్ వాయకత్వం వహిస్తారు భారత ప్రతినిధి వర్గానికి వాణిజ్య శాఖ కార్యదర్శి పై టి పాయకత్వం వహిస్తారు

1972-73 లో సోవియట్ - భారతదేశాల మధ్య రు 470 కోట్ల మేరకు వాణిజ్యం జరిగింది.

భారత్ - ఇరాన్‌ల చర్చలు

భారత్ - ఇరాన్ ప్రతినిధులు ఈనెల 10 వ తేదీన న్యూఢిల్లీలో సమావేశమై ఉభయ దేశాలమధ్య ఆర్థిక సంబంధాలు అభివృద్ధి చేసేందుకు తీసుకోవలసిన చర్యలు విషయంపై చర్చలు జరుపుతారు

భారత్ - ఇరాన్ సంయుక్త కమిషన్ సమావేశ సమయాలు కరం ఆర్థ్యాన్ వరి 24న జరుగుతుంది.

చంటిబిడ్డ సజీవ సమాధి

మిర్జాపూర్, జనవరి 7

మూడేళ్ళ చంటిబిడ్డను తుటుంబ కక్షలను మనసులో ఉంచుకొని సజీవ సమాధి చేసిన పైశాచిక ఉదంతం ఒకటి నేడిక్కడ తెలియవచ్చింది హాలియా పోలీస్ సర్కిల్‌కు చెందిన ఒక గ్రామంలో ఈ ఘటన జరిగింది

గ్రామంలోని ఒక ఇంటిలో గడ్డి గాదంతో కప్పబడిన గొయ్యి నుండి పోలీసులు చంటిబిడ్డ మృత దేహాన్ని బయటికితీశారు. ఈసందర్భంగా ఒక వ్యక్తిని అరెస్టు చేశారు

హంతకులకి, ఈ దారుణ కుటుంబానికి ఒక స్త్రీ విషయంలో నడిచిన వైరమే ఈ హత్యకు కారణమని తెలుస్తోంది

యు.పి.లో పోలింగ్ రెండు రోజుల్లో పూర్తి

న్యూఢిల్లీ, జనవరి 8

ఈ సారి రెండు రోజుల్లో యు పి ఎన్నికల పోలింగ్ పూర్తవుతుంది యింత స్వల్ప కాలంలో రాష్ట్రంలో పోలింగ్ పూర్తికావడం యిదే మొదటిసారి పోలింగ్ ఫిబ్రవరి 21, 26 లలో జరుగుతుంది 421 నియోజకవర్గాలున్న యింత పెద్ద రాష్ట్రంలో ఎన్నికలు యింత త్వరగా జరుగడం విశేషం.

కొంత ప్రాంతాలన్నిటిలో పోలింగ్ ఒక్క రోజులో పూర్తవుతుంది ఈ పోలింగ్ ఫిబ్రవరి 24న జరుగుతుంది.

భారత్-యుగోస్లావియా వాణిజ్య ఒప్పందం

బెల్‌గ్రేడ్, జనవరి 7

భారత్-యుగోస్లావియాల ద్విపక్ష వాణిజ్య సంబంధాలను ఈ సంవత్సరం 10 కోట్ల డాలర్ల మేరకు పెంచడానికి అంగీకరించాయి ఈ పెంపుదల గత సంవత్సరంకన్నా 30 శాతం ఎక్కువ

ఇక్కడ జరిగిన భారత యుగోస్లావియా ఆర్థిక సహకార సంయుక్త కమిటీ 9 వ సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో తెలియ చేయబడింది

సంయుక్త కమిటీ మూడు సబ్ కమిటీలను కూడా ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది వాణిజ్యం, పారిశ్రామిక సహకారం, మూడో దేశం మార్కెటుకు సంబంధించి ఉమ్మడి కర్తవ్యం అనే అంశాలపై ఈ సబ్ కమిటీలు ఏర్పాటు చేయబడినాయి.

భారత ప్రతినిధివర్గ నాయకులు శ్రీ డి పి చట్టోపాధ్యాయ మాట్లాడుతూ ప్రత్యేక రంగాలలో సహకారాన్ని గురించి ఈ సబ్ కమిటీలు నిర్దిష్ట కార్యక్రమాలను రూపొందించగలవని అన్నారు

భారత ప్రతినిధివర్గ నాయకులు శ్రీ డి పి చట్టోపాధ్యాయ మాట్లాడుతూ ప్రత్యేక రంగాలలో సహకారాన్ని గురించి ఈ సబ్ కమిటీలు నిర్దిష్ట కార్యక్రమాలను రూపొందించగలవని అన్నారు

చర్చలు ఎంత

విశాలాంధ్ర
1974 జనవరి 9 బుధవారం

లోకో సిబ్బంది సమ్మె : రైల్వే బోర్డు వైఖరి

పనిగంటల కాలాన్ని తగ్గించాలని, తమ యితర కోర్కెల సాధనకుగాను రైల్వే లోకో సిబ్బంది గత సంవత్సరంలో రెండు సార్లు సమ్మె చేయవలసి వచ్చింది. రవాణాకు సంబంధించి కీలక విభాగాలను నిర్వహిస్తున్న వీరి ఆందోళనల మూలంగా సహజంగానే ప్యాసింజర్ రైళ్ళు, సరుకుల రవాణా ఎక్కడికక్కడ నిలబడిపోవడం జరిగింది అయితే ఈ పరిస్థితికి బాధ్యత రైల్వే మంత్రిత్వ శాఖదీ, నిరంకుశాధికార వ్యవస్థగా వ్యవహరిస్తున్న రైల్వే బోర్డుదే కాని సిబ్బందిది ఎంత మాత్రమూ కాదు

లోకో సిబ్బంది కోర్కెలు న్యాయమైనవి కావని ప్రభుత్వమూ, రైల్వేమంత్రిశ్రీయల్.యన్.మిశ్రా కూడా చెప్పలేదు, అలా చెప్పేందుకు వీలులేదు కూడా. కాగా మొదటిసారిగా ఆగస్టులో సమ్మె జరిగినప్పుడు పనిగంటల కాలాన్ని తగ్గించడం, యితర కోర్కెల పరిష్కారానికి సంబంధించి ఒక ఒప్పందం కుదరడం, ఫలితంగా సిబ్బంది సమ్మె విరమించడం జరిగింది. ఆ ఒప్పందం వివరాలకు వక్ర భాష్యాలు చెప్పడంలోనూ, దాని అమలుకు సంబంధించి సరియైన చర్యలు సకాలంలో తీసుకోనిరాకరించడంలోనూ అవలంబించిన వైఖరి మూలంగా తిరిగి లోకో సిబ్బంది డిసెంబరులో రెండవసారి సమ్మె చేయడం మినహాయింపు ప్రత్యామ్నాయంలేని పరిస్థితిని కల్పించింది రైల్వే బోర్డు. ఈసారి సిబ్బంది సమ్మె చేసింది. కొత్త కోర్కెల కోరకు కాదు: పాత కోర్కెలకు సంబంధించి ఆగస్టులో కుదిరిన ఒప్పందాన్ని, మంత్రి యిచ్చిన హామీలను అమలు జరపడంలో రైల్వేబోర్డు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక వైఖరికి నిరసనగా జరిగిన సమ్మెయిది.

కాగా తిరిగి డిసెంబరు 24 న జరిగిన తాజా ఒప్పందాన్ని కూడా ఆచరణలో విచ్ఛిన్నంచేసి రైల్వేబోర్డు పాతవైఖరినే కొనసాగిస్తున్నట్లు లోకో సిబ్బంది సంఘనాయకులు తీవ్రమైనవిమర్శలు చేశారు. సమ్మె సందర్భంగా అరెస్టు చేయబడిన సిబ్బందిని విడుదల చేసేందుకు మంత్రి అంగీకరించి ఆ విధంగా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదేశాలు పంపినట్లు కూడా ప్రకటించడం జరిగింది. కాగా సిబ్బందిపట్ల కక్షపూరిత వైఖరితో 'క్రమశిక్షణా' చర్యలపేరిట అరెస్టు అయిన సిబ్బంది విడుదలను అడ్డుకొనేందుకు రైల్వే బోర్డు తాజా ఒప్పందానికి కూడా తన కనుకూలమైన ధోరణిలో వక్రభాష్యాలు చెబుతోంది. సమ్మె కాలానికి సంబంధించి మంత్రి యిచ్చిన హామీలను డిసెంబరు 28న స్వయంగా ఆయన అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలోనే మిరిట్స్‌లో చేర్చడానికి కూడా తిరస్కరించి బేపర్వా ధోరణిలో రైల్వే బోర్డు వ్యవహరిస్తున్నది వాస్తవాలు యిలా వుండగా రైల్వే బోర్డును అదుపులో పెట్టవలసిందిపోయి మంత్రిగారు కార్మికులకే హెచ్చరికలు చేయడం పూర్తిగా అసమంజసం, అసమర్థనీయం. పారిశ్రామిక సంబంధాలను మెరుగుపరచుకోవాలనే దృష్టి ఏ మాత్రం వున్న యాజమాన్యం కూడా- అందులోనూ రైల్వేలవంటి కీలక ప్రభుత్వ రంగంలో రెండు సార్లు సమ్మె జరిగిన దరిమిలా ఏర్పడిన పరిస్థితిలో - వ్యవహరించకూడని మొరటు పద్ధతిలో రైల్వేబోర్డు తుగ్లక్ పాలన జరుగుతోంటే మరో వైపు ఆందోళనలు, సమ్మెలు కూడవని కార్మికులకు రాష్ట్రపతి, ప్రధాని మొదలు ఛోటా నాయకులవరకు చెప్పే హితోపదేశాలకెట్టి విలువ వుండదు ఈ వాస్తవాన్ని ప్రభుత్వం ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది.

18 ఏళ్లకే ఓటింగ్ హక్కు

యూనివర్శిటీ విద్యార్థి యూనియన్ల మహాసభ డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 7

18 ఏళ్ళ వయసున్నవారికి ఓటింగ్ హక్కు కల్పించే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని దేశంలోని వివిధ యూనివర్శిటీ విద్యార్థి యూనియన్ల మహాసభ పేడిక్కడ డిమాండ్ చేసింది

ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థి యూనియన్ ఏర్పాటుచేసింది ఓటింగ్ వయస్సు పరిమితిని 21 నుండి 18 కి తగ్గించాలని ప్రభుత్వం నియమించినకమిటీ సిఫారసు చేసి సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని మహాసభ తీర్మానం చేశాయి.

తీర్మానాన్ని రాజ్యసభ ప్రతినిధులు ప్రతిపాదించగా బలపర్చినవారు అఖిలభారత విద్యార్థి పరిషత్ ప్రతినిధులు ఎమోరిందగా కార్మికులు, జాతీయ వాదులు విద్యార్థులు వ్యతిరేకించారు

15 రాష్ట్రాలు మొదలు 31 యూనివర్శిటీలనుండి 86 మంది ప్రతినిధులు సమావేశాలకు హాజరయ్యారు.

"దేశంలో ఆరోగ్యకరమైన విద్యార్థి ఉద్యమాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నించే రాజకీయ పార్టీలు యువతపై రుద్దుతున్న విధానాలను అందరి గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయిలో విద్యార్థి యూనియన్లు వ్యతిరేకించాలని తీర్మానం డిమాండ్ చేశారు

విద్యాసాంస్కృతిక పంథా

నేటి యువత నిర్మాణాత్మక కార్యక్రమాల్లో విద్యార్థిసమస్యల పరంగా విద్యార్థి ఉద్యమం పరిధిని పెంచి రూపొందించాలని మహాసభకు ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధి సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎ ఎం ఖుస్రో అన్నారు జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీకి చెందిన శ్రీ సత్యజిత్ దాస్ అధ్యక్షత వహించారు.

సెంట్రల్ బొంబాయిలో ఘర్షణలు : సంఘాలపై బాష్పవాయువు

బొంబాయి, జనవరి 7

సెంట్రల్ బొంబాయిలో నేడు మూడవ రోజుకూడా [illegible] కొనసాగడంతో పోలీసులు మార్షల్ ప్రాంతంలోగల గాడ్రేజ్ వాయు యూనిట్ ప్రయోగించారు

ఇళ్ళకప్పులపై రాళ్ళు విసురుతున్న ఆందోళనకారులు విల్పార్లాలు మరియు [illegible] నాంపల్లీ పరిసర ప్రాంతం [illegible] మొదలయిన ఈ ఘర్షణలు [illegible] 130 మందిని అరెస్టు చేశారు. [illegible] జరిగిన [illegible] కార్మిక సంఘం [illegible] యింది

[illegible] 12 శాతం బోనస్ [illegible] ఉద్యమం [illegible] నాయకుడు [illegible] యూనియన్ [illegible] ఆధ్వర్యంలో [illegible] అవిరామంగా జరుగుతున్నాయి. [illegible] శ్రీ [illegible] అధ్యక్షతన సమావేశం జరిగింది.

పాకిస్తాన్‌పై ఆయుధాల మోహరింపు

టిక్కాఖాన్ ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 7

"పాకిస్తాన్‌పై వినియోగించేందుకు దాని సరిహద్దులో అత్యంత అధునాతన ఆయుధాలు" మోహరించడంపట్ల పాక్ సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ టిక్కాఖాన్ ఆందోళన వెలిబుచ్చారు

రావల్పిండిలో గత రాత్రి జరిగిన సైనిక ప్రతినిధివర్గానికి ఇచ్చిన విందులో ఆయన ప్రసంగించారు

ఏదేశంతటా ముప్పుకాగా పొరుగుదేశాల పట్ల పాకిస్తాన్‌కు దురాక్రమణ పూనికపైన దురాశలేదీ లేదన్నారు

పాకిస్తాన్‌కు చైనా సాయాన్ని వివరిస్తూ కృతజ్ఞతలు చెప్పారు కాశ్మీర్ సమస్య, యుద్ధబైదీల పునరావాసం, బంగ్లాగుర్తింపు తదితర సమస్యలపై తమకు తొందరపడుతున్న చైనాను ప్రశంసించారు

రోజాదేశపాండేకు మార్క్సిస్టుపార్టీతో డ్రామాటు

బొంబాయి, జనవరి 7

వెంట్రల్ బొంబాయినుండి లోక్‌సభకు జరిగే ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి రోజా దేశపాండేను బలపరచాలని మార్క్సిస్టుపార్టీ నిర్ణయించిందని మహారాష్ట్ర మార్క్సిస్టుపార్టీ కమిటీ కార్యదర్శి శ్రీ కొల్హాట్కర్ పేడిక్కడ ప్రకటించారు

కమ్యూనిస్టుపార్టీని "నిజమైన సామ్యవాద పార్టీగా" మార్చిన్నట్టుపార్టీ ఎదిగజేయడానికి కాంగ్రెసు అభ్యర్థిని ఓడించేందుకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని బలపరచడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని శ్రీ కొల్హాట్కర్ పేర్కొన్నారు.

యు. పి. కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక

ముఖ్యమంత్రికి, పి. సి. సి. అధ్యక్షునికి వప్పగింత

న్యూఢిల్లీ, జనవరి 7

ఉత్తరప్రదేశ్ శాసనసభకు ఫిబ్రవరిలో జరుగనున్న ఉప ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను రూపొందించే అధికారాన్ని ముఖ్యమంత్రి శ్రీ హెచ్.యన్ బహుగునా, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బైజ్నాథ్ కపూర్‌లకు రాష్ట్ర ఎన్నికల కమిటీ అప్పగించింది

వారిద్దరూ అభ్యర్థుల జాబితాను రూపొందించి కేంద్ర ఎన్నికల కమిటీకి సమర్పిస్తారు. ఈ జాబితాను ఎన్నికల కమిటీ జనవరి 11, 12 తేదీలలో పరిశీలిస్తుంది

గత వారం రోజులుగా అభ్యర్థుల ఎన్నికపై చర్చలు జరిపిన రాష్ట్ర ఎన్నికల కమిటీ యీ బాధ్యతను ముఖ్యమంత్రికి పి. సి. సి అధ్యక్షునికి అప్పగించడం ద్వారా పనిని పూర్తి చేసింది. తుది జాబితాను రూపొందించేటప్పుడు ఎన్నికల కమిటీ సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవటం జరుగుతుంది.

వర్ధమాన దేశాలకు సాయం తగింపు?

న్యూఢిల్లీ, జనవరి 7

వర్ధమానదేశాలకు అభివృద్ధి సాయాన్ని పశ్చిమ దేశాలు తగ్గించివేయవచ్చునని ఎగుమతి బ్యాంకు సమాచార విభాగం డైరెక్టర్ జాన్ మెరియమ్ నేడిక్కడ చెప్పారు

ఆర్థిక వ్యవహారాల రహస్యతల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముడిసరుకు ధరల పెరుగుదలవల్ల అభివృద్ధి చెందిన దేశాలకే విదేశీ మారక చెల్లింపులలోటు సమస్య రావచ్చునని అన్నారు

బారెల్ పెట్రోలియం దిగుమతి బిల్లు 1973 లో 45 కోట్ల డాలర్లుండగా 1980వరకు అది 280 కోట్ల డాలర్లకు పెరగనుందని ఎగుమతి బ్యాంకు అంచనా

ఎగుమతిబ్యాంకు రుణం కేటాయించిన లేదా కోరిన ప్రాజెక్టుల విషయం పునరాలోచించే అవసరం లేకపోలేదని మెరియమ్ అన్నారు

పెరుగుదల ఎగుమతులకు గుర్తుగా వర్ధమాన దేశాలకోసం పెట్రోలియం దిగుమతిచేసే దేశాలు ఒక బ్యాంకు ఏర్పరచడం సాధ్యమేనని చెప్పారు దానికి ఎగుమతిబ్యాంకు సాయం చేయగలదని చెప్పారు.

ఏలూరు జూట్ కార్మికుల సమ్మె నోటీసు

ఏలూరు, జనవరి 7

ఈ నెల 28 వ తేదీన జరిగే [illegible] కనీస వేతనాలు [illegible] ఇవ్వాలని [illegible] జరిగే [illegible] కార్మిక సంఘం [illegible] యింది

[illegible] 12 శాతం బోనస్ [illegible] ఉద్యమం [illegible] నాయకుడు [illegible] యూనియన్ [illegible] ఆధ్వర్యంలో [illegible] అవిరామంగా జరుగుతున్నాయి. [illegible] శ్రీ [illegible] అధ్యక్షతన సమావేశం జరిగింది.

అప్రూవర్ హత్యకు ఆనంద్‌మార్గ్‌లయత్నం

పాట్నా, జనవరి 7

ఆనందమార్గ్ కేసులో అప్రూవర్ అయిన వీళ్ళపనందా అనుమానుడు హత్యచేసేందుకు కొంతమంది ఆనందమార్గ్‌లీయులు కత్తిట్టెలలో చేసిన ప్రయత్నాన్ని పోలీసులు నేడు నమ్ము చేశారు.

ఈ సంబంధంగా 15 మందిని పోలీసులు అరెస్టుచేశారు స్టేట్‌మెంట్ యిచ్చేందుకు మాదవనందాను తిల్లాపోర్టుకు తీసుకు వచ్చి నప్పుడు యీ హత్యా ప్రయత్నం జరిగింది కోర్టు ఆవరణలో ప్రవేశించిన పెంట నే మాదవ నందాను తీసుకొచ్చిన కారు కొంతమంది చుట్టుముట్టి, చేతిబాంబును విసిరి వేరు కాల్పులు జరిపేందుకు యత్నించారు. అయితే బాంబు ప్రేలలేదు

సైనికుల సహాయంతో తర్వాత నాశనం చేసిన చేతిబాంబు బాలశక్తికంత మయిందని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ చెప్పారు

రహస్య పోలీసు విభాగంవారు పట్టుకు అనంతరం పాటలీపుత్ర కాలనీలోని ఆనంద భవన్‌పై దాడిచేసి 11 మందిని అరెస్టు చేశారు

డి సౌజాకు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 7

ఎమర్జెన్సీ ఇన్పర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఇన్పర్మేషన్ అధికారి శ్రీ వి. యన్ డిసౌజా బెయిల్ అప్లికేషన్‌ను కోర్టు నేడు నిరాకరించింది

అధికార రహస్య చట్టం క్రింద అరెస్టు అయిన డిసౌజా ప్రస్తుతం జ్యూడిషియల్ కస్టడీలో వున్నారు

బెయిల్ పై విచారణ రహస్యంగా జరిగిన నందువల్ల బెయిల్ అప్లికేషన్‌ను నిరాకరించిన కారణాలు తెలియరాలేదు

అయితే డిసౌజా భార్య పేరిటవున్న అనేక వేల రూపాయల సేవింగ్ సర్టిఫికెట్లను తిరిగి యిచ్చివేయాలనే డిసౌజా న్యాయవాది అభ్యర్థనను కోర్టు అంగీకరించింది

కీలకమయిన రహస్యాన్ని దుర్వినియోగపరిచారని డిసెంబరు 22 వ తేదీన అంధేరీ పోలీసులు డిసౌజాను అరెస్టు చేశారు

వాయుదళానికి సంబంధించిన ప్రభుత్వ వ్యవహారాల రహస్య డాక్యుమెంట్లను డిసౌజా ఇంటినుండి స్వాధీనం చేసుకున్నట్టు బెయిల్ విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపినట్లు తెలుస్తున్నది.

నాగయ్య మృతిపట్ల శ్రీ చంద్రశేఖరరావు సంతాపం

ఎలమంచిలి, జనవరి 7

భక్తి రసమయ చిత్రాలను పోతన, వేమన, త్యాగయ్య లాంటి వారిని నిర్మించి ఉదాత్త సన్నివేశాలపై త్యాగరాజ ముద్రవేసిన ఎన్నో చిత్రాలు నటించి నాగయ్య హఠాన్మరణం పట్ల ఆంధ్ర సినిమా వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరావు సంతాపం ప్రకటించారు.

నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా శ్రీ నాగయ్య ఎంతో ప్రసిద్ధులని, సరిపూర్ణ జీవితం గడిపి ఆయన మరణించినప్పటికీ, ఆ మరణం తీరని లోటని ఆయన పేర్కొన్నారు

ఆనందప్యాకమైన అభిమానుల తరపున తమ మండలి సభ్యుల తరపున, తమ తరపున శ్రీ నాగయ్య కుటుంబసభ్యులకు ఆయన హృదయపూర్వక సంతాప సానుభూతులు తెలియజేస్తున్నారు.

శ్రీమతి నాగయ్య కృతజ్ఞత

మద్రాస్, జనవరి 7

తమభర్త మృతి సందర్భంగా దయతో తమకు సానుభూతిని వ్యక్తం గా, టెలిగ్రాములు ఉత్తరముల ద్వారా అందజేసి మనోధైర్యాన్నిచ్చిన వారందరికీ కృతజ్ఞతా పూర్వక వందనాలు సమర్పిస్తున్నట్లు శ్రీమతి ఎ నాగమ్మ ఒక ప్రకటనలో తెలిపింది.

నక్సలైట్ ఖైదీలతో నాగిరెడ్డి చర్చలు

బళాలబ్బుం, జనవరి 7

నక్సలైట్ ఖైదీల రిలీఫ్ కమిటీ అధ్యక్షులు శ్రీ తరిమెల నాగిరెడ్డి నిన్న ఇక్కడి సెంట్రల్ జైలులో నక్సలైట్ ఖైదీలు శ్రీ కొండపల్లి సీతారామయ్యలో జరిపిన [illegible] నక్సలైట్ ఖైదీల విడుదల డిమాండ్ [illegible] సర్వేసారు

[illegible] రిఫెండ్ చేసేందుకు [illegible] తమకున్న దర్యాప్తు [illegible] నక్సలైట్ ఖైదీల హక్కులపై శ్రీ నాగిరెడ్డి [illegible] సమావేశం నిర్వహించారు, [illegible] కె, [illegible] ఎన్నాలపల్, వెంకట్రారావు [illegible] తదితరులతో కలసి నాగిరెడ్డి పర్యటించారు

[illegible] ఖైదీల విడుదల కొరకు [illegible] ఉద్యమం [illegible] ఒక ప్రత్యేకపద్ధతిలో అమలుపరుస్తూ [illegible] నక్సలైట్ ఖైదీల డిమాండ్ [illegible] పరిశీలిస్తామని వ్యక్తపరిచారు

న్యూఢిల్లీ, జనవరి 7

కేంద్ర మంత్రివర్గం నేడిక్కడ సమావేశమై ఢిల్లీ రాష్ట్రపతి భవనంలో కొనసాగిస్తున్న విరవరిక సమ్మెపై చర్చించింది.

లారీ ప్రమాదంలో ముగ్గురి మృతి

వరంగల్ వద్ద

హైదరాబాద్, జనవరి 7

గత నెల 30వ తేదీన వరంగల్-ఖమ్మం మధ్య జరిగిన లారీ ప్రమాదంలో ముగ్గురు మరణించారు.

10 టన్నుల సిమెంటు బస్తాలున్న ఆ లారీ ములుగునుంచి వరంగల్ వెడుతుండగా బోల్తా పడింది. అండి డ్రైవర్ అదుపుతప్పడంతో బోల్తాపడింది లారీపైనున్న ఏడుగురికి గాయాలు తగిలాయి. ఒకవ్యక్తి అక్కడి కక్కడే మరణించాడు. మరో యిద్దరు ఈనెల ఆసుపత్రిలో మరణించారు.

లిక్విడ్ అమ్మోనియా దిగుమతి

బొంబాయి, జనవరి 7

కువాయిట్‌నుండి 5 వేల టన్నుల లిక్విడ్ అమ్మోనియాను తీసుకవస్తున్న నౌక నిన్న ఇక్కడకు చేరింది

ఎరువుల ఉత్పత్తిని అధికం చేసేందుకు అమ్మోనియాను దిగుమతి చేసుకున్న బల్లు ధారక ఎరువుల కార్పొరేషన్ నేడు ఒక ప్రకటనలో తెలియచేసింది

అమ్మోనియాను విక్రయించేందుకు రవాణా చేసేందుకు కార్పొరేషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది

మైనస్ 33 సెంటిగ్రేడ్ డిగ్రీవద్ద అమ్మోనియా లిక్విడ్‌ను విక్రయించేందుకు ఒక స్టోరేజ్ టాంకును ఈ కార్పొరేషన్ నిర్మించింది. ఈ టాంకు కెపాసిటీ 15 వేలటన్నులు.

చైనా సైనిక ప్రతినిధివర్గం పాక్ రాక

న్యూఢిల్లీ, జనవరి 6

చైనాకు చెందిన ఉన్నతాధికార సైనిక ప్రతినిధివర్గం నేడు ఇస్లామాబాద్ చేరుకుంది

చైనా ప్రతినిధివర్గం పాకిస్తాన్‌లో 12 రోజులపాటు పర్యటిస్తుందని పాక్ రేడియో తెలిపింది

చైనా ప్రతినిధివర్గానికి ఇస్లామాబాద్ విమానాశ్రయంలో పాక్ వైస్ మార్షల్ జనరల్ టిక్కాఖాన్ స్వాగతమిచ్చారు.

పట్టణ ఆస్తులపై పరిమితి విధించాలి

విజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిమాండ్

విజయవాడ, జనవరి 7

పట్టణ ఆస్తులపై గరిష్ఠపరిమితిని విధిస్తూ వెంటనే బిల్లు తెచ్చి దానిని అమలుపరచాలని విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి 9 వ మహాసభ విన్నవించి డిమాండ్ చేసింది

కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రవేశపెట్టిన రాజకీయ నివేదికను తర్వాత జరిగిన చర్చ అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 67 మందిని పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యులుగా ఎన్నుకున్నది

విజయవాడ జనాభా 4 లక్షలకు పెరిగింది. బందరు రోడ్డుప్రక్కన ఆటోనగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్‌రోడ్డుప్రక్కన బి యల్.టి డి, యస్.టి.సి పుగాకుకంపెనీలు వున్నవి. ఇక్కడే రైల్వే వ్యాగన్ రిపేరింగ్ వర్క్‌షాప్, తర్మల్ స్టేషన్ నెలకొల్పబడుతున్నవి. కనుక పట్టణమును కార్పొరేషన్‌గా వెంటనే ప్రకటించాలని మహాసభ కోరింది. పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరింది.

కాలవగట్లపై నివసిస్తున్నవారిని కనీస సౌకర్యాలతో మరొక ప్రత్యామ్నాయ స్థలాలకునపనిచే అక్కడినుండి తొలగించకూడదని, రెవిన్యూ, పోరంబోకు స్థలాలలో నివసించేవారికి పట్టాలు యివ్వాలని సభ కోరింది. దాసుపరావు పేట రైల్వేస్థలంలో నివసించేవారికిచ్చిన నోటీసులను ఉపసంహరించుకొనాలని, సభ అంతస్తుల భవనాల నిర్మాణ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం వెన్వెంటనే చేపట్టాలని సభకోరింది

ప్రతి 500 కుటుంబాలకు ఒకహాకీపోను తెచ్చాలని, అనధికార రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని నియంత్రణ పెంచాలని, సిటీ బస్సులను జాతీయం చేయాలని కోరింది. హనుమాన్‌పేటలోని రిజర్వంకెనను పునర్నిర్మించాలని, రింగు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరింది ఆలాపథాన్ని, గూండాయిజాన్ని వృత్తిగా పెట్టుకున్న సంఘవ్యతిరేక శక్తులను, గ్రూపులను ఏమమునుగలో వున్న నిర్దాక్షిణ్యంగా అణచివేసేందుకు పూనుకొనాలని, క్షయ, వ్యభిచారగృహాలు, ఎమ్యూజ్‌మెంట్ పార్కులు, డ్రైనేజ్ కంపెనీలను ఆరికట్టడానికి ప్రభుత్వం దర్యాప్తు తీసుకొనాలని సభ కోరింది సిమెంటు రేటుపై మాత్రం కంట్రోలుపుంచి వంపిటీపై కంట్రోలు రద్దు చేయాలని సభ కోరింది.

అనవసరపు చెరకు అదనపు పారిశ్రామిక కార్మిక గృహాలను పద్నైద్ హౌసింగ్ పథకం క్రింద వెంటనే నిర్మించాలని, ప్రజా పేట కాలాలలో బ్యూషన్ ఫీజులను ప్రభుత్వ కళాశాలతో పాటు సమానం చేయాలని, పట్టణంలో స్త్రీల పాలిటెక్నిక్ కాలేజీని, పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, ఆహారాదాన్ని సందర్భంగా కార్మికులపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని, రిక్షాపుల్లకే అండగా పన్నులు యివ్వాలని, మహిళలకై స్వయం ఆదాయ పథకం క్రింద కుటీర పరిశ్రమలను స్థాపించాలని, సర్వలైట్ లైసెన్సు విడుదల చేయాలని కోరింది.

సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా తిరిగి శ్రీ పావకాలరావు

సత్తెనపల్లి, జనవరి 6

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టు కమిటీ గణనవరంలో గత నెల 24 వ సమావేశమై గత 1½ సంవత్సరాల నుండి అనారోగ్యంగా వుండి కోలుకున్న శ్రీ దరిశి పానకాలరావుకు తిరిగి తాలూకా పార్టీ కార్యదర్శి బాధ్యతలు అప్పగించింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మందపాటి వాగిరెడ్డి, జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ బాలిరెడ్డి మల్లిఖార్జునరావు హాజరయ్యారు. ప్రజా సంఘాల, పార్టీ సభ్యత్వంపై యీ సమావేశం కార్యక్రమం తీసుకున్నది.

ప్రతికి వచ్చే తెగుళ్ళకీ
చీడలకీ వ్యతిరేకంగా
ప్రత్యేక రక్షణ
కొత్త
టెమిక్ 10జి
పేనుబంక, ముడుత,
పచ్చదోమలు,
తవిటిపురుగులు
తదితర తెగుళ్ళు,
చీడపురుగులు
ప్రతికి పట్టకుండా
కట్టుదిట్టంగా
రక్షణ కల్పించేందుకు
టెమిక్ 10జి భారతీయ పద్ధతులకి వీలుగా క్రిమి సంహారానికి — చీడల నివారణకి ఒక ప్రత్యేక పద్ధతిలో తయారైంది మొక్క పెరుగుతూ వుండగా, రెగుళ్ళకు గురికాకుండా — మొక్క పెరగటాన్ని కాపాడుతుంది
నాట్ల సమయంలో టెమిక్ 10జిని మామి మీద చల్లాలి ఒకసారి చల్లితే, మొక్కల వెళ్ళు దీన్ని పీల్చుకుని మొక్కకు అరునుంచి ఎనిమిది వారాలపాటు చీడలా—రెగుళ్లా రాకుండా చేస్తుంది దీర్ఘకాలం రక్షణకు మాత్రమే దీన్ని ఉపయోగించ వచ్చు
టెమిక్ 10జి మొదటగా మహదేశంలో యూనియన్ కార్బైడ్ ఉత్పత్తి చేస్తుంది దీన్ని మేలుగా వాడేందుకు ప్రతి గ్రాన్యూల్‌నీ జాగ్రత్తగా అయోజు చెస్తున్నారు చీడల—రెగుళ్ళ నివారణకి పోపాలోరాని అర్డి కేంద్రంలో మాతాత్మపత్రాల మీద దీన్ని రూపొందించారు
కొత్త టెమిక్ 10జి
మంచిరక్షణ — అధిక దిగుబడి.
TEMIK 10G SYSTEMIC GRANULAR PESTICIDE
POISON
CAUTION
UNION CARBIDE
AHMEDABAD
TEMIK
UC 2405
హెచ్చరిక: సూచనలు ముందు చదివి జాగ్రత్తగా అనుసరించండి.
UNION CARBIDE
భారతదేశంలో మొదటిసారిగా ఉత్పత్తయింది.

మతతత్వశక్తులపై ఢిల్లీలో జాతీయ సదస్సు

సాంప్రదాయవాద విరోధి కమిటీ ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, జనవరి 8

కార్మిక విద్యా రంగాలలో మతతత్వ శక్తుల కార్యకలాపాలు సాంప్రదాయవాద విరోధి కమిటీ నిర్వహించే సదస్సులో ప్రధానంగా చర్చకు వస్తాయి. ఈ నెల 11 నుండి 14 వరకు ఇక్కడి జరుగుతుంది.

దేశంలోని సామాజిక ఆర్థిక జీవనంలో అత్యంత ప్రధానమైన ఈ రంగాల్లో గత కొద్ది సంవత్సరాలుగా మతతత్వ శక్తులు కేంద్రీకరించి ఎలా చొచ్చుకొస్తున్నాయో ఈ సదస్సు నిర్వాహకులు అన్నారు.

ఈ సదస్సును కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ప్రారంభిస్తారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తారు.

ఈ సదస్సును నాలుగు కమిషన్లుగా విభజిస్తారు. మతతత్వం ప్రభావం యూనివర్సిటీ కమిషన్ కు టి యస్ టి యస్ అధ్యక్షులు డి పి భగవతి అధ్యక్షత వహిస్తారు. ఏ ఐ టి యు సి నాయకులు శ్రీ రాజ్ బహదూరీ గౌర్ ఈ అంశంపైన అధ్యయన పత్రాన్ని సమర్పిస్తారు.

"మతతత్వం - విద్యా సంస్థలు" అన్న అంశంపై పత్రాలు చేయబడిన కమిషన్ కు మాజీ విద్యా మంత్రి శ్రీ కె యస్ శ్రీమాలి అధ్యక్షత వహిస్తారు. వివిధ పత్రికా విద్యాలయాల విధానాలపై కమిషన్ తర్చింది తుది అభిప్రాయానికి వస్తుంది.

1971 జనవరి నెలకల్లా జరిపిన ఎకనమిక్ కమిషన్ గా వ్యవహరించిన అజిత్ జోసెఫ్ వ్యాకాల్ పత్రికల్లోపై కమిషన్ ప్రారంభిస్తారు. మైనారిటీల ఆర్థిక సమస్యలనుకూడా మరొక కమిషన్ చర్చిస్తుంది.

టీచర్లు, స్కూళ్ళు ఉద్యోగులు ప్రధానోపాధ్యాయులు ప్రధానంగా రంగమైన రైల్వేలలోనూ పాల్గొనకపోవడానికి ఈ మతతత్వాలు నానాటంచాలు ఎదుర్కొనడం ఎస్ ఎ పి దృష్టిని మరింత ఆకర్షిస్తోందని అన్నారు.

ప్రస్తుతం మతతత్వాల కు యు న్నా ల లో గల ప్రమాదాన్ని ఇటీవల అలహాబాద్ లోనూ అంతకుముందు గుజరాత్ లో బెనారస్ హిందూ యూనివర్సిటీ విశ్వవిద్యాలయాల్లోనూ మత కర్మలాల్లో విద్యార్థులు పాల్గొనడం చూపిస్తోందని అయన అన్నారు.

ఈ సదస్సు ఆవలి మీరట్ లో జరగ వలసిఉంది. ఉత్తరప్రదేశ్ ఉపఎన్నికల దృష్ట్యా అనుమానాలు వ్యక్తమవుతున్న కారణంతో ఈ సదస్సు ఢిల్లీలో జరుపుతున్నారు.

ఈ ఎస్. ఎ పి. వర్గరహిత పార్టీ భావాలు ప్రాతిపదికపైన పని చేస్తుందని కాస్త, "హిందూ స్కూళ్ళు" పిల్లల్ని చూపలోగాని మతకర్మలు ఏ రూపంలో ప్రత్యక్షమైనా వాటికి ఎస్ ఎ పి పోరాడుతుందన్నారు.

(ఏ పి పి)

తణుకు మెజిస్ట్రేటు హత్య

తణుకు, జనవరి 7

తణుకు మున్సిఫ్ మెజిస్ట్రేటు శ్రీ ఎ మార్కండేయులును వెలుదుర్తి వెంకన్న అనే వ్యక్తి ఈరోజు ఉదయం హత్య చేశారు. శ్రీ మార్కండేయులు తన ఇంటి వద్దనుండి కోర్టుకువెళుతుండగా వెనకనుండి వెలుదుర్తి వెంకన్న కత్తితో పొడిచి పారిపోయాడు.

పారిపోతున్న వెంకన్నను వెంబడించిన ప్రజలను అతడు కత్తితో భయపెట్టి కొంత దూరం అవతలనున్న చెరువుతోటలోకి పోగా వందలకొద్దిని ప్రజానీకం రిక్షావర్కర్లు పోలీసులు పోలీసులు తోడను చుట్టుముట్టారు. శ్రీ వెంకటాచారి అనే పోలీస్ కానిస్టేబుల్ ధైర్యంగా అతనిపైబడి పట్టుకోగా మిగతా వారంతా అతనిని పట్టుకొన్నారు.

టౌన్ ఎస్ ఐ శ్రీ జగన్నాథరావు పెనుగొండ ఎస్ ఐ శ్రీ శ్రీనివాసులు శేషయ్య దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ మార్కండేయులు పొరకరావూన్ని ఉదయం నుండి తయారుచేసారు ప్రజలు వచ్చి అంతిమ నివాళి చేయుచున్నారు.

పట్టణ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ జి కృష్ణారావు, ఆర్డీవో శ్రీ పెద్దిరెడ్డి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి వి పి కృష్ణారావు, తణుకు మున్సిఫ్ శ్రీ జి వి రామయ్య, శ్రీ జి వి రామయ్య, శ్రీ జి వి రామయ్య,

మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష

శిక్షణ. చివరి కొత్తబ్యాచ్ క్లాసులు 10-1-74 నుండి

B.Sc. లెవెల్లోగూడా మరొక సెక్షన్ ప్రారంభిస్తున్నాము

ముందుగా సీటు రిజర్వు చేసుకున్న బాలురకు బాలికలకు హాస్టలు వసతి గలదు

Intensive Batch Classes From 9—1—74

శాంతాకాలేజి, గుంటూరు.2 ఫోన్ : 21522

ఆగ్నేయ రైల్వే
ప్రయాణీకుల ఛార్జీలపై అదనపు లెవీ

తగ్గిపోయిన వారికి, గాయపడ్డ వారికి చెల్లించే నష్టపరిహార పరిమితిని హెచ్చించినందువల్ల పెరిగే అదనపుఖర్చులను పూడ్చడానికిగాను 1974 జనవరి ఒకటవ తేదీనుండి ఈ క్రింద తెలిపిన విధంగా అన్నిరకాల ప్రయాణీకులపై లెవీ విధింపబడింది.

ఎ. ఆర్డినరీ టిక్కెట్స్	ప్రతిటిక్కెట్టుపై అదనపు ఛార్జీ రేటు (ప్రతి ప్రయాణీకునికి)
మూడవ తరగతి	5 పైసలు
రెండవ తరగతి, ఎయిర్ కండిషన్డు నైట్‌కార్ తరగతి	10 పైసలు
మొదటి తరగతి	50 పైసలు
ఎయిర్ కండిషన్డు తరగతి	1 రూపాయి

బి. వెంటారీ పీజన్ టిక్కెట్స్	ప్రతి టిక్కెట్టుపై అదనపు ఛార్జీ రేటు (ప్రతి ప్రయాణీకునికి)
మూడవ తరగతి	25 పైసలు
మొదటి తరగతి	రు. 1.50 పైసలు

1-1-1974 వ తేదీనుండి గాని, ఆ తదుపరి గాని ప్రయాణించటానికి అత్యావశ్యకంగా టిక్కెట్స్ కొన్నవారు పైన తెలిపిన అదనపుఛార్జీలను ప్రయాణం చేసే సమయంలో చెల్లించాల్సి వుంటుంది.

క్వార్టర్లీ పీజన్ టిక్కెట్స్‌పై అదనపు ఛార్జీ వెంటారీ పీజన్ టికెట్స్‌పై విధించిన దానికన్నా మూడురెట్లు ఎక్కువ వుంటుంది. ప్రస్తుతమున్న ఛార్జీలకు అదనంగా అన్నిరకాల టిక్కెట్లపై అదనపు ఛార్జీ విధింపబడింది.

అదే రోజునుండి అనగా జనవరి ఒకటి, 1974 నుండి ప్లాట్ ఫారం టిక్కెట్ ధరలు 25 పైసలకు పెంచబడింది.

వీటికి సంబంధించిన వివరమైన సమాచారాన్ని రైల్వేస్టేషన్లలోనూ, చీఫ్ కమర్షియల్ మానేజరింటెండెంట్ కార్యాలయంనుండి పొందవచ్చు

చీఫ్ కమర్షియల్ మానేజరింటెండెంట్,
కలకత్తా.

ఆసియా భద్రతపై చైనాతో చర్చించలేదు

—నేపాల్ రాజు బిరేంద్ర

కాట్మండ్ జనవరి 7

ఆసియాప్రపంచ భద్రతావ్యవస్థ దాదాపు ఇటీవల పెకింగ్‌లో చైనా నాయకులతో తాను చర్చించలేదని నేపాల్ రాజు బిరేంద్ర చెప్పారు

ఇక్కడి నలుగురు జర్నలిస్టులకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ నేడు పత్రికలలో ప్రచురించబడింది

"చైనాతో వ్యాపారం ముఖ్యంగా టిబెట్ ప్రాంతంతో వ్యాపారానికి కొంత అవకాశం ఉంది రెండు దేశాలమధ్య వ్యాపారం పెంపొందించేందుకు చైనా సుముఖంగా ఉందన్నారు అయితే రవాణా ఇబ్బందులు కొన్ని ఉన్నాయని చెప్పారు నేపాల్ విదేశాంగ విధానం మౌలిక సూత్రాలను మార్చాల్సిన అవసరం తనకేమీ కనిపించలేదన్నారు

నగరంలో నేటి సినిమాలు

శ్రీనివాస	కోణార్క
శ్రీ సరస్వతి	చిక్కడుదొరకడు
రాజకుమారి	డాక్టరు బాబు
శ్రీ మారుతి	మరపురాని మనిషి
శేషమహల్	పల్లెటూరి చిన్నోడు
దుర్గాకళామందిరం	ఇంగ్లీషు మంగ
అలంకార్	తీన్ డోర్
శ్రీ రామా	మీ నా
ఊర్వశి	రాణి
మేనక	అభిమానవంతులు
శ్రీ కనకదుర్గ	బ్లాక్ మెయిల్
విజయాటాకీస్	చిత్ర కుటుంబం
శ్రీ వినోదా	గీత
శ్రీ లక్ష్మీటాకీస్	పల్లెటూరి చిన్నోడు
అప్సర	దవడా బిల్లోడు
జైహింది	దీపుడు చేసిన మనుషులు
నవరంగ్	మాగన్
శ్రీ రామమహాలక్ష్మి	మీ నా
శ్రీ వెంకటేశ్వర	ఓల్డ్ టెస్టమెంట్
దుర్గామహాల్ (వసంతమహల్)	మాయదారిమల్లిగాడు

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశనిని మీ వత్తి, మిరప, కూరగాయలు మరియు వేరుశనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు-దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

ఊర్జి రిసెర్చ్ లాబరేటరీస్,
రాల్లిస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ డివిజన్
31 కేథడ్రల్ స్ట్రీట్, కొలంబియా 400 001
(మద్రాసు, కలకత్తా లోనూ తగినంతలో నూతన)

TATA FISON RALLIS

రేపే విడుదల!
ఉదయం ఆటతో
ఈదిగువ కేంద్రములలో...

జైహింద్ టాకీస్		విజయవాడ
కనకదుర్గా (ఎ.సి)	.	విజయవాడ
శ్రీ కృష్ణాపిక్చర్ప్యాలెస్	...	గుంటూరు
జ్యోతిమహాల్	.	గుంటూరు
రామకృష్ణాపిక్చర్ ప్యాలెస్	.	విశాఖపట్నం
లక్ష్మీటాకీస్	..	విశాఖపట్నం
వినాయక్ సినిమా	.	వెల్లూరు
విజయలక్ష్మీటాకీస్	.	వెల్లూరు
జయశ్రీ టాకీస్	.	రాజమండ్రి
లక్ష్మీటాకీస్	..	రాజమండ్రి
పద్మగౌరీటాకీస్	.	కాకినాడ
ప్యాలెస్‌టాకీస్	.	కాకినాడ
వెంకటేశ్వరటాకీస్	.	తెనాలి
వెంకటేశ్వరటాకీస్	..	ఏలూరు
వెంకటేశ్వర టాకీస్	..	విజయనగరం
దుర్గామహాల్	.	నరసీపట్నం
బాలాజీ థియేటర్	..	గుడివాడ
ఆంజనేయటాకీస్	..	శ్రీకాకుళం
కమలేశ్వరటాకీస్	...	అమలాపురం
వెంకటేశ్వరటాకీస్	..	తణుకు
వెంకటేశ్వరటాకీస్	..	ఒంగోలు
శాంతి థియేటర్	..	చీరాల
మారుతిసినిమా	...	పాలకొల్లు
గోవర్ధన పిక్చర్ ప్యాలెస్	...	భీమవరం
విజయపిక్చర్ ప్యాలెస్	..	ద్రాక్షారం
శ్రీ వెంకటరామనారాయణపిక్చర్ ప్యాలెస్	.	నరసాపురం
సత్యన్నారాయణ పిక్చర్ ప్యాలెస్	..	అనకాపల్లి
శ్రీ వెంకటేశ్వరటాకీస్	...	పుష్పూరు
సంగం	...	హైదరాబాద్
క్యాపిటల్	.	హైదరాబాద్
కమల్	..	హైదరాబాద్
రాజేశ్వరి	...	నిజాం దాబాద్
రామా	..	వరంగల్
శ్రీనివాస్‌టాకీస్	...	కరీంనగర్
నళినిపిక్చర్ ప్యాలెస్	..	తిరుపతి
శ్రీ గుల్బార్‌టాకీస్	...	చిత్తూరు
అప్సర పిక్చర్ ప్యాలెస్	...	కడప
శ్రీ సాయిబాబాటాకీస్	...	కర్నూలు
రామచంద్రాటాకీస్	...	అనంతపురం
ప్రభాత్ సినిమా	...	ఇచ్చాపురం

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
సంసారం-సాగరం
నిర్మాత కె రాఘవ
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం దాసరినారాయణరావు
సంగీతం: రమేష్‌నాయుడు

నిర్మాత: తారకరామ; నటభారత్ సినీ సర్వీస్; సైలం: శ్రీతారకరామ

ఈరోజు రాత్రి 9 గంటలకు ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమం వివిధభారతి విజయవాడ, హైదరాబాద్‌లలో వినండి.

నేడే విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం

శ్రీవిఠల్ ప్రొడక్షన్స్ & కో వారి

పల్లెటూరి చిన్నోడు

ఆంధ్ర-విజయా పిక్చర్స్ సైజిం: శ్రీతారక రామ ఫిలిమ్స్
వీజ్‌వైట్స్
సీజెడ్ శ్రీబలరామ్ పిక్చర్స్ మైసూరు నటేశ్ ఫిలిం ఎక్స్ఛేంజ్

నిర్మాత-దర్శకుడు: బి.విఠల ఆచార్య కో డైరెక్టర్: యస్.డి.లాల్
సంగీతం: కె వి మహదేవన్ కెమెరా: యస్.యస్.లాల్ మాటలు: బొల్లిముంత శివరామకృష్ణ

VIJAYA

విశాలాంధ్ర పత్రికా సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామకోటారావు, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ- 520004 R.No- 1138/57